Assembles Of The Living Elohim (1.Tim 3:15), India Presents.......................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం

జీవము గల ఎలోహీం సమాజము




Editor & Publisher : Bro. Isaac E. Kusuma
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : iek_personal@sancharnet.in
Phone : 08862-227613
Cell : 9849385038

Postal Regd. No. H/APM/01
Valid upto December 2008
Posted on 30th of Every MonthAnnual Subscription Rs.50/-
To,
Bro/Sis

VOLUME : 10 Adar-Nisan 5768 [March 2007] Pages : 4 Issue : 111

# బైబిలు పండుగలు

బైబిల్లో పండుగలు ఉన్నాయా? అవి ఇశ్రాయేలీయులకే గాని మనకి కావే? బైబిల్లో పండుగలు ఎక్కడ ఉన్నాయి? అని ఆశ్చర్యంగా అడుగుతున్నారు క్రైస్తవులు. మరి పండుగలు లేనపుడు క్రొత్త సం.ముపండుగ, లెంట్‌దినములు, గుడ్‌ఫ్రైడే–ఈస్టర్‌సన్‌డే, క్రిస్టమస్, డిశెంబర్ 31 వాచ్‌నైట్ సర్వీస్ మొదలగు పండుగ దినములు ఎలా వచ్చినవి అని మాత్రం వారు ఆలోచించరు. ఎందుకంటే అవి ఆచారప్రకారంగా వస్తున్నవి గనుక వాటికి లేఖనాలలో ఆదారములు లేకపోయినా ఆచరిస్తారు. లేఖనాదారములుగల పండుగలను గూర్చి చెపితే, అవి పాతనిబంధన పండుగలు అవి ఇశ్రాయేలునకు యూదులకు సంబంధించినవి మనకి సంబందించినవి కావు అనడం పరిపాటైపోయింది. **వాస్తవానికి వీరికి బైబిలు జ్ఞానం లేకపోవడం, మరియూ నిజమైన బోధకులు వీరికి లేపోవడం వలన వచ్చిన సమస్య ఇది.** ఇంకా చెప్పాలంటే ఎవరో ఏదో చెపితే నమ్మడమే గాని స్వతహాగా ఆలోచించి జీవించడం చేతకాని వ్యక్తిత్వం లేని క్రైస్తవులు వీరు. బోధకులను నిలదీసి అడిగే ధైర్యమూ వీళ్ళకు లేదు. నమ్మిన విశ్వాసమును ధైర్యముగా రూఢిపర్చగల దమ్ముకూడా వీళ్ళకు లేదు. అందుకే ఈ అజ్ఞానం రోజురోజుకి పెచ్చు పెరిగిపోతుంది.

**“పాతనిబంధన ఇశ్రాయేలీయులది యూదులది క్రొత్త నిబంధన క్రైస్తవులది”** అనే సాతాను మాట పట్టుకొని క్రైస్తవ లోకం మోసపోయింది, మోసపోతుంది, మోసపోతూనే ఉంటుంది.

**క్రొత్త నిబంధన ఎవరిదో ఒకసారి వాక్యం ద్వారా చూద్దామా?**

**-- ఇదిగో నేను ఇశ్రాయేలు వారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి. ఇదే యావె వాక్కు యిర్మియా 31:31.**

క్రొత్త నిబంధన ఇశ్రాయేలుతోను యూదులతోను పరమతండ్రియైన యావె చేసాడు. యిర్మియా 31:31+హెబ్రీ 8:8. క్రైస్తవులతో ఎక్కడచేసాడు ? క్రొత్త నిబంధనతో క్రైస్తవులకి సంబంధమేమిటి ? **అసలు క్రైస్తవుడు అంటే ఎవడు? క్రీస్తు అనే పదమే తప్పుఅయితే క్రైస్తవుడు ఎక్కడనుండి వచ్చాడు ?** ఇశ్రాయేలీయులు యూదులు మెస్సీయ (దానియేలు 9:25, యోహాను 1:41,42, 4:25,26) వస్తాడని ఎదురు చూసారే గాని క్రీస్తు వస్తాడని ఎదురు చూడలేదు. అసలు క్రీస్తు అనేపదము ఇశ్రాయేలీయులకు యూదులకు తెలియదు. ఈ “క్రీస్తు” అనే పదం దగ్గరే మొత్తం క్రైస్తవలోకం మోసపోయింది. సాతాను ఇక్కడే క్రైస్తవులనందరినీ దారి తప్పించింది.

## సమరయ స్త్రీ మరియు ఇతరులు మెస్సీయను ఏమంటున్నారో చూద్దామా !

| | | | |
|---|---|---|---|
| సమరయస్త్రీ | :- | యూదుడవైన నీవు........................................... | యోహాను 4:9 |
| తూర్పుదేశపు జ్ఞానులు | :- | యూదుల రాజు................................................ | మత్తయి 2:2 |
| ప్రవక్తలు | :- | నజరేయుడు ................................................... | మత్తయి 2:23 |
| పిలాతు | :- | యూదుల రాజువు నీవేనా ?............................. | మత్తయి 27:11 |
| శిష్యులు | :- | మెస్సీయను కనుగొంటిమి................................. | యోహాను 1:41 |

శరీరధారిగా వచ్చిన యషువ మెస్సీయను ఇశ్రాయేలు దేశంలో పైవిధంగా పిలిచారే గానీ, ప్రభువా అనిగాని, యేసయ్యా అనిగాని, క్రీస్తు అనిగాని, క్రైస్తవమత స్థాపకుడా అనిగాని, యేసుబాబు అనిగాని పిలవలేదు. **(పూర్తి వివరముల కొరకై “పునాది సిద్దాంతములు ఎరుగని క్రైస్తవులు” పత్రిక కొరకై వ్రాయండి) మెస్సీయ ఎవరికోసం వచ్చాడో చూద్దాం !**

– మీరు అన్యజనుల దారిలోనికి వెళ్ళకుడి, సమరయులు యే పట్టణములోనైననూ ప్రవేశింపకుడి గాని ! ఇశ్రాయేలు వంశములోని నశించిన గొఱ్ఱెల యొద్దకే వెళ్ళుడి. మత్తయి10:5,6

క్రిస్టోస్ అనే గ్రీకు బాషనుండి వచ్చిన క్రీస్తు / క్రైస్తవులకు మెస్సీయతో ఏమి సంబంధమున్నది ? ఏ అన్యజనాంగముతోనూ ఆయన నిబంధన చేయలేదే? ఇశ్రాయేలుతోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయగా క్రైస్తవులేల అది మా నిబంధన అని గొప్ప చెప్పుకొంటున్నారు?

## క్రొత్త నిబంధన అనే మాట మెస్సీయ ఎవరికి ఉపయోగించాడో చూద్దామా!

1) ఇది నా రక్తము, అనగా పాపక్షమాపన నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నినంధన (క్రొత్త నిబంధన) రక్తము. మత్తయి 26:28
2) ఇది నిబంధన (క్రొత్త నిబంధన) విషయమై అనేకుల కొరకు చిందింపబడుచున్న నా రక్తము. మార్కు 14:23
3) ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్తము వలన నైన క్రొత్త నిబంధన. లూకా 22:20
4) ఈ పాత్ర నా రక్తము వలన నైన క్రొత్త నిబంధన. 1కొరింథీ 11:25

ఇశ్రాయేలీయులు యూదులునైన శిష్యులు తప్ప ఏ అన్యుడైనా పై నిబంధనలో పాలు పొందినట్లు కలదా? లేదే ? మరి అన్యులైన క్రైస్తవులెందుకు క్రొత్త నిబంధన వారిదని మోసపుమాటలు చెపుతున్నారు? క్రొత్త నిబంధనకీ అన్యులకీ సంబంధమేమున్నది? పాత నిబంధన యూదులదే క్రొత్త నిబంధన యూదులదే కాదని చెప్పగల అన్యుడైన క్రైస్తవుడెవడైనా ఉంటే ముఖాముఖీగా రావచ్చును.

## అసలు అన్యులంటే ఎవరు?

కాబట్టి మునుపు శరీర విషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతి గలవారు అనబడిన వారిచేత సున్నతిలేని వారమనబడిన మీరు! ఆకాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్ధాన నిబంధనలులేని పరజనులును, నిరీక్షిణలేనివారును, లోకమందు ఎలోహీం లేని వారునైయుండి మెస్సీయకు దూరస్థులై యుంటిరని జ్ఞాపకము చేసికొనుడి. ఎఫెస్సీ 2:11,12..

పై వాక్యాన్ని బట్టి చూస్తే **“ ఇశ్రాయేలీయుల ఎలోహీం”** తప్పించి మిగతా దేవతలు, దేవుళ్ళు అనబడిన వారెవరూ “ఎలోహీం” కాదని ఋజువవ్వుతుంది. అందుకే గదా! హిందూ దేశంలో కొన్నివేల దేవతలు,దేవుళ్ళనబడినవారు ఉండగా వీరందరినీ వదిలి **“ఇశ్రాయేలీయుల ఎలోహీం”** ను నమ్ముకున్నది? యావత్ ప్రపంచంలో ఆయన తప్ప వేరొక ఎలోహీం లేనపుడు మరి అన్యులకు రక్షణ ఎలా ? అన్యులకు రక్షకుడు ఎవరు ?

## పాత నిబంధన కాలంలో అన్యులు ఎలా రక్షణ పొందారో చూద్దాం. !

అన్యులు అంటే “ఎలోహీం”ను ఎరుగనివారు. అందరూ ఆదాము హవ్వల సంతానమే అయినా యాకోబు నుండి వచ్చిన 12 గురు సంతానము వరకూ ఇశ్రాయేలు అనునది తెలియదు. (ఆది 32:28) ఇశ్రాయేలు అంటే 12 గోత్రములు:

| | | | |
|---|---|---|---|
| 1. | రూబేను | యాకోబు + లేయా | ఆది 29:32, 49:3–4, ద్వితీ 33:6 |
| 2. | షిమ్యోను | యాకోబు+లేయా | ఆది 29:33, 49:5, ద్వితీ |
| 3. | లేవీ | యాకోబు+లేయా | ఆది 29:34, 49:5, ద్వితీ 33:8 |
| 4. | యూదా | యాకోబు+లేయా | ఆది 29:35, 49:8, ద్వితీ 33:7 |
| 5. | దాను | యాకోబు+బిల్హా | ఆది 30:6, 49:16, ద్వితీ 33:22 |
| 6. | నఫ్తాలి | యాకోబు+బిల్హా | ఆది 30:8, 49:21, ద్వితీ 33:23 |
| 7. | గాదు | యాకోబు+జిల్పా | ఆది 30:11, 49:19, ద్వితీ 33:20 |
| 8. | ఆషేరు | యాకోబు +జిల్పా | ఆది 30:13, 49:20, ద్వితీ 33:24 |
| 9. | ఇశ్శాఖారు | యాకోబు+లేయా | ఆది 30:8, 49:14, ద్వితీ 33:19 |
| 10. | జెబూలూను | యాకోబు+లేయా | ఆది 30:20, 49:13, ద్వితీ 33:18 |
| 11. | యోసేపు | యాకోబు+రాహేలు | ఆది 30:24, 49:22, ద్వితీ 33:13 |
| 12. | బెన్యామీను | యాకోబు+రాహేలు | ఆది 35:18, 49:27, ద్వితీ 33:12 |
| | దీనా | యాకోబు+లేయా | ఆది 30:21. |

ఈ 12 గోత్రములను ఇశ్రాయేలు అన్నారు. రాజైన సొలోమోను వరకూ ఈ గోత్రములు కలిసే ఉన్నాయి. సొలోమోను పరమతండ్రికి విరోధంగా నడుస్తూ ఆయన ఆజ్ఞలను అంగీకరించక పోవుటచే రాజ్యము రెండుముక్కలుగా చేయబడినది. అదే ఇశ్రాయేలు (10గోత్రములు) యూదా (2 గోత్రములు). అప్పటినుండి ఇశ్రాయేలు, యూదా అనుట వాడుక అయ్యినది. (1రాజులు 11:11–13,30–39)

అన్యులు ఎల్లప్పుడు ఇశ్రాయేలు వారితో కలిసే ఉన్నారు. ఆయినను వారి పడికట్లు వేరు, ఇశ్రాయేలీయుల పడికట్లు వేరు. అన్యులకు దేవతలు, దేవుళ్ళనబడిన వారు ఉండగా, ఇశ్రాయేలీయులకు మాత్రం అబ్రహాము, ఇస్సాకు, యాకోబుల ఎలోహీం మాత్రమే ఉన్నాడు. అన్యులు ఎంత ఇశ్రాయేలీయులతో కలసి ఉన్ననూ వారి ధర్మములు వేరు వేరుగానే ఉన్నవి. అలాగని పరమతండ్రియైన యావె ఇశ్రాయేలీయులను అన్యులను పక్షపాత రీతిలో చూడలేదని వాక్యం వివరిస్తున్నది. ఇశ్రాయేలీయులకు అన్యులకు ఒకే కట్టడ నిర్ణయించబడినది. **ఇశ్రాయేలీయులకు ఒక ధర్మశాస్త్రం, అన్యులకు వేరొక ధర్మశాస్త్రం ఆయన ఇవ్వలేదు.**

మీ యొద్ద నివశించు పరదేశిగాని మీ తరతరములలో మీ మధ్య నున్నవాడెవడు గాని యావెకు ఇంపైన సువాసనగల హోమము అర్పింపగోరినప్పుడు **మీరు చేయునట్లే అతడును** చేయవలెను. సమాజమునకును, అనగా **మీకును మీలో నివశించు పరదేశికిని** ఒక్కటే కట్టడ: అది మీ తరతరములకు నిత్యమైన కట్టడ: యావె సన్నిదిని **మీరున్నట్లే పరదేశియు** ఉండును. **మీకును మీయొద్ద నివశించు పరదేశికిని** ఒక్కటే యేర్పాటు, ఒక్కటే న్యాయవిధి యుండవలెను. సంఖ్యా 15:14–16,

ఇశ్రాయేలీయులలో పుట్టినవాడే గాని వారి మధ్యను నివశించు పరదేశియేగాని పొరపాటున

ఎవడైననూ పాపము చేసిన యెడల వానికిని మీకును విధి ఒక్కటే ఉండవలెను. అయితే దేశమందు పుట్టిన వాడేగానీ పరదేశియే గాని యెవడైనను సాహసించి పాపము యేసిన యెడల వాడు యావెను తృణీకరించినవాడు గనుక అట్టివాడు నిశ్చయముగా జనులలో నుండకుండా కొట్టివేయబడును. సంఖ్యా 15:29-31.

నీ యొద్ద నివశించు పరదేశి యావె పస్కాను ఆచరింపగోరిన యెడల అతనికి కలిగిన ప్రతిమగవాడు సున్నతి పొందవలెను. తరువాత అతడు సమాజములో చేరి దానిని ఆచరించవచ్చును. **అట్టివాడు మీదేశములో పుట్టినవానితో సముడగును.** సున్నతి పొందనివాడు దానిని తినకూడదు. **దేశస్థునికి మీలో నివశించు పరదేశికిని** దీనిగూర్చి ఒకటే విధియుండవలెను. నిర్గమ 12:48,49.

ఇశ్రాయేలీయులను అన్యులు వెంబడించారు. ....................................................నిర్గమ 12:37,38.

అన్యుడైన అబ్రహాము యూదుల మూల పితరుడు...........................................యెహోషువ 24:2-3

అన్యులు యూదుల చెంగుపట్టుకొని నడవాలి. ........................................................ జెకర్యా 8:23

అన్యులు యాజకత్వం చేయుదురని వ్రాయబడింది...........................................యెషయా 56:3-7

అన్యులు యూదులు కలసి ఆరాధనచేస్తున్నారు. ..................................................అకార్య 13:42

ఆయన మందిరం అన్యజనులకునూ మందిరమే.................................................మార్కు 11:17

ప్రతీజనమును ఆయన ప్రేమించాడు..........................................................అ॥కార్య 10:34,35

ఫరో సేవకులలో అన్యులు యావెకు భయపడ్డారు...............................................నిర్గమ 9:20

ఇశ్రాయేలీయులకు సహాయంచేసి మేలుపొందిన అన్యులు.................. యెహోషువ 2:1-23 6:17,22,23,25.

**ఇశ్రాయేలీయులకు యూదులకు,అన్యులకు ఒక్కటే విధి, ఒక్కటే కట్టడ, ఒక్కటే ధర్మశాస్త్రం. సంఖ్యా 15:14-16, 26,29,30, నిర్గమ 12:48,49.** అన్యులెపుడూ ఇశ్రాయేలీయులనే వెంబడించాలి గాని ఇశ్రాయేలీయులు అన్యులను వెంబడించవలసిన అవసరం లేదు.

యషువ మెస్సీయ అన్యులను ఇశ్రాయేలీయులతో కలిపాడే గాని ఇశ్రాయేలీయులను తీసుకొచ్చి అన్యులతో అంటుకట్టలేదు. రోమా 11:13-24, ఎఫెస్సీ 2:13-22. పాపం ఈగుడ్డి క్రైస్తవ బోధకులకు, గుడ్డి క్రైస్తవ విశ్వాసులకు అర్ధం కాక, విశ్రాంతిదినం అంటే యూదులదంటారు. పండుగలు అంటే యూదులవి అంటారు. నెలపొడుపు అంటే యూదులది అంటారు. పాత నిబంధన అంటే యూదులది అంటారు. **మరి మెస్సీయ యూదుడైనపుడు మనమందరమూ ఏమౌతామో? క్రైస్తవుడు వేరంట యూదులు వేరంట. మరి ఈ చెత్త బోధకులకు తెలిసిన మర్మమేమిటో?** ఆనాడు యూదులకిచ్చిన ఆజ్ఞలు ఈనాడు మనకెలా వర్తిస్తాయి అని అడుగుతాడు ఒకడు. మరి ఆనాడు యూదుల కిచ్చిన తోరా (ధర్మశాస్త్రం) ఈనాడు నీవు ఎందుకు చదువుతున్నావు అని అడిగితే నోటికి పక్షవాతం వచ్చేస్తుంది. ఆనాడు యూదులకోసం వచ్చిన మెస్సీయను గూర్చి ఈనాడు నీవు ఎందుకు బోధిస్తున్నావు అని అడిగితే మారు మాట ఉండటంలేదు. **ఈ క్రైస్తవబోధకులకు అసలు యూదుడెవడు? క్రైస్తవుడెవడు? వివరించి చెప్పమనండి ఆ ఇద్దరికీ గల 10 ముఖ్యవ్యత్యాసములు పంపమనండి వాళ్ళు ఎలా బోధకులయ్యారో చెపుతాను.** ప్రతీదీ యూదులది యూదులది అని అంటున్నారు గదా! మరి యూదులుకొరకు నిర్ణయించబడిన మారుమనస్సు, యూదులకొరకు నిర్ణయించబడిన పరిశుద్ధాత్మ, యూదులకొరకు నిర్ణయించబడిన రొట్టె ద్రాక్షారసం, యూదులకొరకు యిచ్చిన ధర్మశాస్త్రం గ్రంధవాక్యములు, యూదుల కొరకు నిర్ణయించిన రక్షణ, యూదుల కొరకు నిర్ణయించబడిన సమాజముగా కూడుట, యూదుల కొరకు నిర్ణయించబడిన స్వస్థతలు మొదలగునవి క్రైస్తవులు ఎందుకు కాపీ చేస్తున్నట్లు? ఇశ్రాయేలుదేశంలో ప్రారంభించబడిన మారుమనస్సు బోధ కావాలి, రొట్టె ద్రాక్షారసం బోధకావాలి, సమాజంగా కూడు బోధకావాలి, కానుకల బోధకావాలి, వీళ్ళ స్వార్ధానికి అన్నీ కావాలి. ప్రధానాలకు, పెళ్ళిళ్ళకు, దినాలకు, క్యాలెండర్‌కు, గృహప్రవేశాలకు, పురుటాలకు, మందిరాల ఓపెనింగ్‌కు, ఉపవాసాలకు, స్వస్థతలకు యూదుల లేఖనాలు కావాలి. పేర్లు పెట్టుకోవడానికి యూదులపేర్లు కావాలి. కాని రక్షకుడైన మెస్సీయపేరు వీళ్ళకి అవసరం లేదు. యెరూషలేం బోధలన్నీ కావాలి గానీ యెరూషలేంలో రక్షకుడ్ని ఏపేరుతో పిలిచారో ఆపేరు మాత్రం వీళ్ళకి అవసరలెద్దు. **"దేవునిపేరు ఏమిటి? దేవునికిపేరు ఏమిటి?"** అంటూ పనికిమాలిన సోది వల్లిస్తున్న సోది బోధకుల్లారా! రక్షకుని పేరు అవసరం లేనపుడు, రక్షణకు సంబంధించిన ఇతరవిషయములు అవసరలెద్దు అంటాను. కాదనే హక్కు మీకుందా? కాని అవి అన్నీ మీకు కావాలి. ఎందుకంటే మీ బ్రతుకు దెరువు వాటిమీదే ఆధారపడి ఉంది. కాదా? కన్న తండ్రిని పేరుపెట్టి ఎవరూ పిలవరు. కాని మీ తండ్రి పేరు ఏమిటి? అని ఎవరైనా అడిగినపుడు మనం మన తండ్రి పేరు చెప్పాలి గదా ! అందుకైనా మన తండ్రి పేరు మనకి తెలియాలి గదా ! ఇక ఆయన నామ ఉచ్చరణ గూర్చి వెక్కిరిస్తున్న అబద్ద బోధకులకు తెలియని విషయముంది. **అట్లు వారు ఇశ్రాయేలీయులమీద నా నామమును ఉచ్చరించుటవలన నేను వారిని ఆశీర్వదించెదను. సంఖ్యా 6:26,** నామము ఉచ్చరించని బోధకుని వలన సమాజమునకు ఆశీర్వాదం కలగదు. కాబట్టి నామ ఉచ్చరణ బోధకునికి ఎంత అవసరమో అర్ధమయ్యిందనుకుంటాను. **"యావెజ్ఞాన విస్ఫోటనం"** ముందు మీ "దయ్యపుజ్ఞాన విస్ఫోటనం" పనికిరాదు. పనికిమాలిన జ్ఞానంతో పోటీకి నిలబడితే దాగోను దేవతలా (1సమూ 5:1-4) స్టేజీమీద పల్టీలు కొట్టవలసి వస్తాది. మీ పనికిమాలిన రీసెర్చి, టెక్నాలజీలు వాక్యం ముందు పటాపంచలయ్యిపోతాయి. సున్నతిలేని ఫిలిష్తీయుడిలా (1సమూ 17:4-51) శరీరం పెంచుకొని సవాళ్ళు చేయకండి. మీరు వ్రాసిన వ్రాతలే (మీ పుస్తకములు) మిమ్మల్ని ఓడించడాన్కి సరిపోతాయి. గొల్యాతు ఖడ్గమే గొల్యాతు ప్రాణం తీసింది. మీరు వ్రాసిన పుస్తకములు మాకు పంపించండి. మేము మా పత్రికలను అందరికీ ఇస్తున్నాము. మీ పుస్తకాల్లో తప్పులు పట్టుకుంటామేమో అనే భయం మీకెందుకు? మీరు నిజంగా మెస్సీయ బోధే చేస్తుంటే, మీ పుస్తకాలు మాకు పంపండి. మీ పుస్తకాల్లో నుండే మీ తప్పుడు బోధలను మీ విశ్వాసులకు వివరిస్తాము.

ప్రపంచంలో ఉన్న ప్రజలందరి కొరకు పరమతండ్రి ఆజ్ఞలు, విధులు, కట్టడలు ఇచ్చాడు. సూర్యుడు, చంద్రుడు, కాలములు, ఋతువులు, దినములు, సంవత్సరములు అందరికీ యివ్వబడినవి. మానవుడు తన కుయుక్తి బుద్దితో వాక్యాన్ని వక్రీకరించాలని చూసినా, సత్యము సత్యముగానే నిరూపించబడుతుంది. కొన్ని సంఘాలవారు: పితరుల యుగమని, ధర్మశాస్త్ర యుగమని, మెస్సీయయుగమని, మనయుగమని బైబిలును విడగొట్టి వాళ్ళు నమ్మిన సిద్ధాంతాన్ని బోధిస్తున్నారు. వాళ్ళమాదిరిగానే అనుసరించి బైబిలుపండుగలు, వావివరుసలు, ధర్మశాస్త్రం, 7రోజులు, వివాహము, విడాకులు, సబ్బాతు, మొదలుగునవి ఇశ్రాయేలీయులకిచ్చినవి నేడు మనమునూ చేయుచున్నామా? లేదా? అని చూస్తే ఖచ్చితంగా చేస్తున్నట్లు బైబిలు ఋజువుచేస్తుంది. మరి అప్పుడేమంటారు?

ప్రపంచంలో అందరూ క్యాలెండరు వాడుచున్నారు. వారమునకు 7 రోజులే అందరూ అంగీకరిస్తున్నారు. సం॥నకు 12 నెలలు ఆచరిస్తున్నారు. ఇది బైబిలు క్రమము. వారమునకు 7 రోజులు ఆదికాండములో మనకు కన్పిస్తున్నవి. అటులనే అన్నీ బైబిలులోనే వ్రాయబడినవి. ఆ క్యాలెండరు ననుసరించే పరమతండ్రి సమాజముగా కూడ వలసి ఉన్నదని లేవీ 23 వ అధ్యాయంలో చెప్పాడు. అదే పద్దతి ప్రపంచంలోని ఆయన సమాజములన్నియూ అనుసరించవలసినదే. ఆయన క్రమమునకు వేరుగా ఎవరు నడిచినా అది అక్రమమే అవుతుంది. అక్రమస్తులు ఆయన రాజ్యమునకు వారసులు కారు.

క్రైస్తవ బోధకులకు, క్రైస్తవ విశ్వాసులకు, క్రైస్తవ సంఘాలకు ఆయన క్యాలెండరు మరుగుచేయబడింది. అందుకే బైబిలులో వ్రాయబడిన విషయములు అర్ధంకావడంలేదు. అంతేకాకుండా పాత నిబంధన విషయంలో సరియైన అవగాహనలేదు. అందువలనే ఈ కలవరం. ఈ కలవరం పోవాలంటే " బైబిలు క్యాలెండరు" తప్పక ప్రతివ్యక్తీ తెల్సుకోవాలి. బైబిలు క్యాలెండరు ననుసరించే బైబిలుపండుగలు ఉన్నాయి. ఇప్పుడు లేవీ 23 వ అద్యాయం పరిశీలించి చదువుదాం!

**యావె యొక్క నియామక కాలములు:** (లేవీ23వ అద్యాయం,యోబు 24:1)

| | | |
|---|---|---|
| 1. వారపు విశ్రాంతిదినము.................................................... | | లేవీ 23:3 |
| 2. పస్కా పండుగ ........................................... | నెల 14 వతేదీ | లేవీ 23:5 |
| 3. పులియనిరొట్టెల పండుగ ................................ | 1 నెల 15-21 | లేవీ 23:6-8 |
| 4. వారముల పండుగ........................................ | 3వ నెలలో ఒకరోజు | లేవీ 23:9-22 |
| 5. జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ ........................... | 7వ నెల 1వతేదీ | లేవీ 23:23-25 |
| 6. పాపప్రాయశ్చిత్తార్ధ దినము ............................... | 7వ నెల 10 వతేదీ | లేవీ 23:26-32 |
| 7. పర్ణశాలల పండుగ...................................... | 7వ నెల 15-21 | లేవీ 23:33-44 |
| 8. అంత్యమహాదినము....................................... | 7వ నెల 22 వతేదీ | లేవీ 23:36. |

ఈ పై పండుగలు మీకు వివరంగా తెలియాలంటే బైబిలు క్యాలెండరు తప్పక మీకు అవసరం. మనం అనుసరించే క్యాలెండరుకీ - బైబిలు క్యాలెండరుకీ చాలా వ్యత్యాసం ఉంది. బోధకులు వాక్యమును వక్రీకరించడాన్కి గల కారణం బైబిలు క్యాలెండరు తెలియకపోవడమే.

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్సు | ప్రపంచ క్యాలెండర్ |
|---|---|---|---|
| 1వ నెల నీసాను/అబీబు | 30 | ఎస్తేరు3:7 | మార్చి-ఏప్రిల్ |
| 2వ నెల జీఫ్/ఇయ్యార్ | 29 | 1రాజు6:1 | ఏప్రిల్-మే |
| 3వ నెల సీవాను | 30 | ఎస్తేరు 8:9 | మే-జూన్ |
| 4వ నెల తమ్మూజు | 29 | జెకర్యా 8:19 | జూన్-జూలై |
| 5వ నెల అవ్ | 30 | యిర్మీ 52:12 | జూలై-ఆగష్టు |
| 6వ నెల ఏలూలు | 29 | నెహె 6:15 | ఆగష్టు-సెప్టెంబర్ |
| 7వ నెల ఏతనీము/టిష్రీ | 30 | 1రాజు 8:2 | సెప్టెంబర్-అక్టోబర్ |
| 8వ నెల బూలు/మార్హెసెవాన్ | 29 | 1రాజు 6:38 | అక్టోబర్-నవంబర్ |
| 9వ నెల కిస్లేవు | 30 | జెకర్యా 7:1 | నవంబర్-డిశెంబర్ |
| 10వ నెల టెబెత్ | 29 | ఎస్తేరు 2:16 | డిశెంబర్-జనవరి |
| 11వ నెల శెబాటు | 30 | జెకర్యా 1:7 | జనవరి-ఫిబ్రవరి |
| 12వ నెల ఆదారు | 29 | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి-మార్చి |

పండుగలు అనేవి పరమతండ్రియైన యావె ఆజ్ఞాపించినవి లేవీ 23వ అధ్యాయం చూడండి. అవి యావె పండుగలు. అవి మానవుల నుండి గాని మానవ ఆచారమునుండి గాని వచ్చినవి కావు. పారంపర్యమైనవి. అసలేకావు.

**బైబిలులోని యావె పండుగలు - క్రొత్త నిబంధనలో ఆచరించినవి**

| | | |
|---|---|---|
| 1. పస్కా పండుగ<br>లేవీ. 23:5 | - | మెస్సీయ మరణ దినమునకు సాదృశ్యం.<br>రొట్టె-ద్రాక్షరసం తీసుకుంటూ పాద ప్రక్షాళనతో ఆచరించవలసిన పండుగ. నిర్గమ13:10,లూకా2:41, 1కొరింథీ 5:7,8, మత్తయి26:1-30, మార్కు14:1-25, లూకా22:1-23, యోహాను12:1,13:1-35, అ॥కా॥12:4,20:6, 1కొరింథీ. 11:23-31. |
| 2. పులియని రొట్టెల పండుగ<br>లేవీ. 23:6-8 | - | అ॥కార్య. 12:3, 20:6, 1కొరింథీ.5:8.<br>పులిపిండిలేని ఆత్మీయ జీవితంను గూర్చియిది తెలియపరుస్తున్న పండుగ. |
| 3. వారముల పండుగ<br>(పెంతెకోస్తు పండుగ)<br>లేవీ. 23:9-21 | - | అ॥కార్య. 2:1, 20:16, 1 కొరింథీ16:9<br>అపోస్తలులంతా ఆచరించిన పండుగ ఇది.<br>సౌలు ఈపండుగకు త్వరపడుచూ యెరూషలేంనకు వెళ్ళుచున్నట్లు చూడగలము. |
| 4 జ్ఞాపకార్ధ శృంగధ్వని పండుగ<br>లేవీ. 23:23-25 | - | ఇది మెస్సీయా రెండవ రాకడను తెలియజేయు.<br>పండుగ. 2 థెస్స 4:16. |
| 5. పాప ప్రాయశ్చిత్తార్ధ పండుగ-<br>(ఉపవాస దినము)<br>లేవీ. 23:26-32 | | మెస్సీయా రక్తం ద్వారా మన పాప ప్రాయశ్చిత్తార్ధమును తెలియజేయు పండుగ.<br>అ॥కార్య॥ 27:9. |
| 6. పర్ణశాలల పండుగ<br>(గుడారముల పండుగ)<br>లేవీ. 23:33-35,39-44 | - | యోహాను 7:2-14,37<br>అ॥కార్య॥ 18:21 ఇంగ్లీషు బైబిల్లో చదవండి. తెలుగు బైబిలులో ఈ వాక్యం లేదు. మెస్సీయా జన్మదినమును సూచిస్తుంది. |
| 7. అంత్య దినమైన మహదినము -<br>లేవీ. 23:36+39 | | యోహాను 7:37ఇది రాబోయే తీర్పుదినమునకు సాదృశ్యమై యున్న దినము. |
| 8. వారపు విశ్రాంతిదినం<br>లేవీ. 23:3 | - | మెస్సీయ, అపోస్తలులు ఆచరించారు.<br>మత్తయి. 24:20, హెబ్రీ 4:9 |
| 9. నెలపొడుపు విశ్రాంతిదినము<br>సంఖ్యా10:10 | | ఆచరించమని వ్రాయబడింది.<br>కొలస్సీ 2:16,17 |

ఈ పండుగలన్నీ భక్తులు ఆచరించారు. క్రొత్త నిబంధనలో మెస్సీయ, అపోస్తలులు ఆచరించారు. వారే మనకు మార్గదర్శకులు గనుక వారి అడుగుజాడలననుసరించి మేమునూ ఆచరిస్తున్నాము. క్రైస్తవులు ఆచరించు వాక్యములో లేని పండుగలైన క్రిస్టమస్, లెంట్, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్‌సన్‌డే, డిశంబర్ 31వాచ్‌నైట్ సర్వీస్, జనవరి 1 మొ॥నవి మేము ఆచరించము. క్రైస్తవులు ఆచరించు పై పండుగలన్నీ బబులోను నుండి వచ్చినవి.

బైబిల్లోని ఎ,బి,సి,డి లు తెలియని వారు M.B.Th.,Ph.D డిగ్రీలు తీసుకొని రీసెర్చి కాలేజీలని, బైబిల్ టెక్నాలజీలంటూ సోదె వల్లిస్తున్నారు. ఓపెన్ యూనివర్సిటీ డైరక్టరు గారి General Qualification ఎంత ? వారు ఇచ్చే B.B.Th., M.B.Th., Ph.D డిగ్రీలు ఎవరి ఆమోదం పొందినవి ? మా ఏరియాలో ఒక M.B.Th. గారిని అంటే (మాస్టర్ ఇన్ బైబిల్ థియాలజీ) బైబిల్ ప్రకారం రోజు ప్రారంభం ఎప్పటినుండి ఎప్పటివరకు అని అడిగితే రాత్రి 1 గంటనుండి రోజు ప్రారంభం అని జవాబు యిచ్చాడు. దీనిని బట్టే అర్ధమవుతోంది M.B.Th. అంటే ఏమిటో? సాయంకాలం నుండి మరుసటి సాయంకాలం వరకు ఒకరోజు (లేవీ23:32) అని కూడా తెలియని వీళ్ళ డిగ్రీలు ఎవరిని మోసగించడాన్కి? ఏమిటి వీళ్ళు చేసిన / చేస్తున్న / చేయబోయే రీసెర్చి? అసలు రీసెర్చి అనే పదానికి అర్ధం వీళ్ళకు తెలుసా? **"దైవాజ్ఞాని, ఆత్మజ్ఞాని"** అనే పదములకు నిర్వచనం ఏమిటో వాళ్ళనే అడగండి ఏమి చెపుతారో చూద్దాం. పండుగలు లేవంట మరి ఏమి ఉన్నాయి? మాటలాడితే పనికిమాలిన సవాళ్ళు చేయమని బైబిల్లో ఉందా? పోటీకి నిలబడతావా? అని అడుగమని ఉందా?పబ్లిక్ మీటింగ్స్‌లో కుక్కల్లా మొరగమని ఉందా? మెస్సీయ పండుగ ఆచరించడాన్కి వెళ్ళలేదా? అంతగొప్పగా మీరు బైబిలు చదివారా ప్రిన్సిపాల్ గారూ ! ఒక్క సారి మీ చెత్త రీసెర్చి ప్రక్కకు పెట్టి, మాతో బైబిలు తీయండి.

పస్కా పండుగప్పుడు ఆయన తలిదండ్రులు ఏటేటా యెరూషలేమునకు వెళ్ళుచుండువారు. ఆయన పండ్రెండేండ్ల వాడైయున్నప్పుడు **"ఆ పండుగ నాచరించుటకై వాడుక చొప్పున"** వారు యెరూషలేమునకు వెళ్ళిరి. లూకా 2:41,42, సత్యవేద సాగర్ గారూ! మీరు పై వాక్యము వదిలేసి లూకా 2:46 ఎత్తుకుంటే అది సత్యవేదమెలా అవుతాది? లూకా 2:43 చూడండి., ఆ దినములు తీరిన తరువాత: ఏదినములు? పస్కా పులియని రొట్టెల పండుగదినములు. ఇది మీకు అర్ధంకావాలంటే తమ బైబిలు కాలేజీలో బైబిల్ క్యాలెండరు గూర్చి బోధించండి. బైబిల్ క్యాలెండర్ తెలిస్తేనే గానీ ఆయన నియామక కాలములు (యోబు24:1) తెలియవు. తెలివి,యోచన లేకపోతే మనం పశువులకన్నా హీనము.(యెషయా 1:3) కాలములను గూర్చి మనం ఎరుగకపోతే పక్షుల కన్నా హీనం (యిర్మీయా 8:7) క్రొత్త నిబంధన గ్రంధము చదువుతూ క్రొత్త నిబంధనలో వ్రాయబడిన పండుగలను గూర్చి తెలుసుకోపోతే మీకు బైబిల్ ఏమి అర్ధం అయినట్లు? పర్ణశాల పండుగలో మెస్సీయా బోధిస్తున్న విషయాలుచూడండి. యోహాను7:1–53. వరకు చదవండి. పర్ణశాలపండుగ ఏతనీమ్ అనే బైబిల్ నెల 15 వతేదీనుండి 21 తేదీ వరకు. 22వ తేదీ మహాదినమైన అంత్యదినము (యోహాను 7:37) ఆరోజుకూడా మెస్సీయా బోధించుచున్నాడు. ప్రపంచంలో బైబిల్ చదివేవారందరికీ గురువు అయిన యషువ మెస్సీయను వదిలి మనుష్యులను, సాతాను బోధకులను తండ్రి గారు, నాయన గారు అనడం మంచిదంటారా బ్రదరూ? నేను సంస్థల్లో కూలికి పనిచేసిన రోజుల్లోకూడా ఎవరినీ అయ్యగారూ అమ్మగారూ అంటూ పిలవలేదు. మెస్సీయయే నా అయ్య. నాకు ఆయన అడుగుజాడలు/మాదిరి మాత్రమే కనబడతాది. అందుకే ఆయనను తప్పించి నేను ఎవరిని ప్రేమించలేకపోతున్నాను. ఆయనను డూప్లికేట్ పేరుతో(యేసుక్రీస్తు) పిలవడాన్కి ఇష్టంలేక బైబిల్ సొసైటీ వారితోనూ, మీలాంటిమేధావులతోనూ పోరాడుతున్నాను. మీరు గొల్యాతులా ఎంత గొప్ప టెక్నాలజీ ఉపయోగించినా నా వడిసెల దెబ్బకు మీరు తలదించవలసిందే మీ బోధలన్నీ పచ్చి అబద్దములని చాలా సింపుల్‌గా ఋజువుచేస్తున్నాను. బైబిలు సొసైటీ వారి "అధ్యయన బైబిలు"తో వారిలో వచ్చిన మార్పులు చూడండి. వారే హెబ్రీ పదముల యొక్క అర్థమును ఇప్పుడు చెప్పుచున్నారు.

తమరు ఎత్తిచూపిన హోషేయ 2:11 చూద్దామా! దాని ఉత్సవకాలములను పండుగలను అమావాస్యలను విశ్రాంతిదినములను నియామకకాలములను మాన్పింతును.

లేవీకాండము 23 వ అధ్యాయములోని **యావె నియామక కాలములు వేరు.** హోషేయ 2:11 లోని **దాని నియామక కాలములు వేరు.** కాలేజీ ఆఫ్ బైబిల్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ గారూ! హోషేయ ఏ కాలం నాటివాడు? ఈ వాక్య ప్రకారం ఎప్పుడుమాన్పించాడు? ఎలా మాన్పించాడు? ఇది నెరవేరిందా? నెరవేరవలసిందా? ఇప్పుడు మీరు చెప్పాలి. మేమూ మా పాఠకులు అందరమూ వినాలి. వాక్యఋజువులతో ఋజువుపరచండి. మీరు అనుకున్నట్లే ఆయన మాన్పించి ఉంటే, నహూము 1:15, పండుగలను ఆచరింపమనుట, జెకర్యా 14:16–21 వరకుగల వచనములలో పర్ణశాలల పండుగకు రమ్మనుట, రానివారిని శిక్షించెదననుట ఏమిటో మీరు చెప్పాలి. అంతేకాదు క్రొత్తనిబంధనలో యషువమెస్సీయ, ఆయన శిష్యులు పండుగలు ఎందుకు ఆచరించారో కూడా తమరు చెప్పితీరాలి. వెనుకటికి మీలాంటి మేధావి ఒకడు విశ్రాంతిదినములేదని చెప్పడాన్కి మార్కు 2:27 తీసాడు. –విశ్రాంతిదినము మనుష్యులకొరకు నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతిదినముకొరకు నియమింపబడలేదు. మార్కు 2:27 దీని అర్ధం. విశ్రాంతిదినముతో మనుష్యులకు సంబంధంలేదని ఆయనగారి వాదన.

సరే 1 కొరింథీ 11:9 చూద్దాం! – మరియు స్త్రీ పురుషుని కొరకేగానీ పురుషుడు స్త్రీకొరకు సృష్టించబడలేదు. ఈవాక్యానికి సమాధానం చెప్పమని అడిగాము.

**విశ్రాంతిదినమునకు–మనిషికీ సంబంధం లేనపుడు, పురుషుడికీ–స్త్రీకి సంబంధం ఉండవచ్చునా?** అని అడిగితే మహామేధావి........................గా ఋజువయ్యి సిగ్గుపడి వెళ్ళాడు. మత్తయి 24:20 లో మెస్సీయ విశ్రాంతిదినం ఉంటుందని చెప్పాడు. హెబ్రీ 4:9 లో ఎలోహీం ప్రజలకు విశ్రాంతిదినము నిలిచియున్నదని ఒరిజినల్ బైబిల్లోను, కేథలిక్ బైబిల్లోకూడా ఉంది. ఆప్ట్రాల్ పొట్టు లాంటి మీరు చెప్పే చెత్తమాటలు వాక్యమెరిగిన వారు ఎలా నమ్ముతారు? వాక్యమెరుగని వారిని మీరు మోసం చెయ్యగలరేమో గాని వాక్యమెరిగిన వారిముందు మీరు పనికిరారు. ఏమిటీ! గలతీ 4:10 లో అపోస్తలుడైన సౌలు దినములను, మాసములను, ఉత్సవ కాలములను, సంవత్సరములను, ఆచరించవద్దని చెప్పాడా? ఒకసారి అదే ఆధ్యాయం 4:8,9 వచనాలు బాగా చదివితే జ్ఞానం గలవారికి అర్ధమైపోతాది. సత్యమనేది సాక్ష్యమును బట్టే ఋజువు అవ్వదు. సాక్ష్యము ఎంత కరెక్టుగా కనిపించినా, దానివెనుక దాగి ఉంటుంది అసలైన నిజం. దానిని సత్యవంతులే గ్రహిస్తారు (సామెతలు 25:2).

ఉదా :– 1) యోసేపుకు కుట్టించిన వస్త్రము రక్తములో ముంచి చూపించి యోసేపు దుష్టమృగం ద్వారా చంపబడ్డాడు అంటే యాకోబు నమ్మి ఏడ్వడం మొదలెట్టాడు.

2) పొతీఫర్ భార్య యోసేపు చొక్కా తీసుకెళ్ళి రాజును రాజ్యంలో ఉన్న అందరినీ నమ్మించి యోసేపును ఒక వ్యభిచారిగా జమకట్టించింది కాని నిజం తర్వాత తెలిసింది.

అటులనే యషువ మెస్సీయ కంటే ముందు దొంగలు, దోచుకొనువారు బయలుదేరారు. ప్రజలు దోపిడీ గాళ్ళ సంఘాలలో దోపిడికి గురైపోయారు. మీరు చూపించే పనికి మాలిన సాక్ష్యములు నమ్మి మోసపోతున్నారే గానీ వాటి వెనుక ఉన్న / వస్తున్న సత్యమును గ్రహించలేక పోతున్నారు. అయితే దుష్టులకు విజయం కొద్దికాలమే ఉంటుంది. తర్వాత మీ విశ్వాసులందరూ మిమ్ములను వదిలి మమ్ములనే వెంబడిస్తారు (యెహెజ్కేలు 34:22–27). అప్పుడు క్రైస్తవ బోధకులైన మీరంతా ఆనాడు పరిసయ్యులు ఏడ్చినట్లు (యోహాను 12:19) ఏడ్వవలసిందే. ఇప్పటికే మీ సంఘాలు మీ సభ్యులు సత్యాన్వేషులై మిమ్మల్ని వదిలేస్తున్నారు. సత్యము వారిని మీ బానిసత్వము నుండి స్వతంత్రులనుగా చేసింది, చేస్తుంది. ఇంకనూ చెయ్యబోతుంది.

సత్యము చెప్పేవారిని పిచ్చివారంటారని బైబిల్లో వ్రాయబడేవుంది. యషువ మెస్సీయను మతిచలించినవాడన్నారు (మార్కు 3:21) అపోస్తలుడైన సౌలును వెఱ్ఱివాడన్నారు (అ॥కార్య 26:24) సత్యమునకు **"పిచ్చి"** అనే బిరుదు ఉన్నసంగతి అబద్ధికులైన మీకు తెలియదు. (1సమూ 21:10–15 వరకూ చదవండి).అలాంటి బిరుదులు 50 వరకూ నాకు తెలుసు గనుక మీమాటలకు నేను నవ్వుకుంటాను.

అపోస్తలుడైన సౌలు పండుగలు చేయవద్దని చెప్పాడని అంటున్న మీరు ఒక్కసారి ఆయన, ఆయన జతపనివారు ఏమివ్రాసారో చూస్తారా!

- పులియని రొట్టెల దినములైన తరువాత మేము ఓడ ఎక్కి ఫిలిప్పీ విడిచి, అయిదు దినములలో త్రోయకువచ్చి, అచ్చటవారియొద్ద ఏడుదినములు గడిపితిమి అ॥కార్య 20:6
- సాధ్యమైతే పెంతెకోస్తుదినమున యెరూషలేములో ఉండవలెనని సౌలు త్వరపడుచుండెను. అ॥కార్య 20:16
- చాలా కాలమైన తరువాత ఉపవాసదినము కూడా అప్పటికి గతించినందున అ॥కార్య 27:9 ఉపవాసదినము అనగా పాప ప్రాయశ్చిత్తార్థదినము.
- మరియు ఎదిరించు వారు అనేకులు ఉన్నారు గనుక పెంతెకోస్తు వరకు ఎఫెసులో నిలిచియుందును. 1 కొరింథీ 16:9
- పెంతెకోస్తును పండుగ దినము వచ్చినపుడు అందరు ఒకచోట కూడియుండిరి. అ॥కార్య 2:1
- ఇంతేకాక మెస్సీయ అను మన పస్కా పశువు వధింపబడెను. గనుక పాతదైన పులిపిండితోనైననూ దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ, నిష్కాపట్యమును సత్యముననుపులియని రొట్టెతో **పండుగ ఆచరింతము.** 1 కొరింథీ 5:7,8. పాపం ! అబద్దబోధకులకు ఈ రిఫరెన్సులు కనపడడంలేదేమో ? **"పండుగ ఆచరింతము"** అనే మాటకు అర్ధం ఏమైయున్నదో ? ఇంకో గొప్ప రిఫరెన్సు కూడా చూస్తారా ! అది తెలుగు బైబిల్లో లేదు గాని ఇంగ్లీషు బైబిల్లో ఉంది.

Acts 18:21 But <alla> bade <apotassomai> them <autos> farewell <apotassomai>, saying <epo>, I <me> must <dei> by all means <pantos> keep <poieo> this feast <heorte> that cometh <erchomai> in <eis> Jerusalem <Hierosoluma>: but <de> I will return <anakampto> again <palin> unto <pros> you <humas>, if Elohim <theos> will <thelo>. And <kai> he sailed <anago> from <apo> Ephesus <Ephesos>. Power Bible CD Greek Version.

Acts 18:21 But bade them farewell, saying, I must by all means keep this feast that cometh in Jerusalem: but I will return again unto you, if Elohim will. And he sailed from Ephesus.

మన తెలుగు బైబిల్లో ఏముందో చూసి, ఏమి తప్పించేసారో మీరే మాకు చెప్పాలి. ఎందుకంటే మీరు బైబిల్ కాలేజీ ప్రిన్సిపాల్ గారు కదా!

అతడు ఒప్పక – ఎలోహీం చిత్తమైతే మీ యొద్దకు తిరిగి వత్తునని చెప్పి, వారి యొద్ద సెలవు పుచ్చుకొని, ఓడ యెక్కి ఎఫెసు నుండి బయలుదేరెను. అ॥కార్య 18:21.

**" యెరూషలేములో రాబోయే పండుగను నేను తప్పక ఆచరించవలెను"** అనే వాక్యం బైబిలు సొసైటీ వారు ఎత్తివేసారు. తప్పు ఎత్తిచూపిస్తేనే గాని ఒప్పు ఏమిటో తెలియడం లేదు. అందుకే మేము తప్పులను ఎత్తిచూపిస్తున్నాము.

ఇక మీరు చూపించిన కొలస్సీ 2:16,17 కూడా చూసెద్దాం! అమావాస్య అని తెలుగు బైబిల్లో వ్రాయబడినది తప్పు. నెలపొడుపు అనునది వాస్తవం. గనుకనే ఇంగ్లీషు బైబిల్లో New Moon అని ఉన్నది. తేడా తెలియక అమావాస్య అని వ్రాసారు తర్జుమాదారులు.లేవీ 23 వ అద్యాయంలో నియామక కాలములు ఇచ్చినట్లే. నెలపొడుపున కూడా సమాజముగా కూడవలెనను నియమము కలదు. సంఖ్యా 10:10, 28:11,4, దీనికి సంబంధించిన వాక్యములు ఇవి : 2 రాజులు 4:23, 1 సమూ 20:5,18, కీర్తనలు 81:3, 1 దిన 23:30, 2 దిన 2:4, 8:13,31:3, ఎజ్రా 3:5, యెషయా 66:23, ఆమోసు 8:5, ఇలా పాతనిబంధనా కాలంలో భక్తులు నెలపొడుపునాడు సమాజముగా కూడుకునేవారు. సమాజమందిరములు విశ్రాంతిదినములయందును, నెలపొడుపుదినములయందును తెరవబడియుండవలెననునది యావె ఆజ్ఞ. యెహెజ్కేలు 46:1+3+6, పనిచేయు ఆరుదినములు అనగా (ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర) శనివారం విశ్రాంతిదినము (మత్తయు 28:1). నెలపొడుపుదినమున, విశ్రాంతిదినమున, నియామకకాలములలోను యావెను జనులు **ఆరాదించాలి** (యెహెజ్కేలు 46:3,9,) ఇదే విషయాన్ని అపోస్తలుడైన సౌలు గారు కొలస్సీ సమాజమునకు వ్రాస్తున్నాడు. కొలస్సీ 2:16 చదివి 1 తిమోతి 5:14 కూడా చదివి అన్వయిస్తే, చెయ్యాలో అవసరం లెద్దో తెలుస్తుంది.

హెబ్రీ 10:24 చూపించి సమాజముగ కూడమని మీరంతా బోధచేస్తున్నారు. మంచిదే కాని సమాజములు ఎప్పుడెప్పుడుకూడాలి అనునది కూడా మీరు ప్రజలకు నేర్పించాలి. అది మీకు తెలియదు. తెలిసినా చెప్పరు. మెస్సీయ కాలంలో కూడా ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర వారములు పనిచేసుకొనే దినములు. విశ్రాంతిదినమున ఆరాధన ముఖ్యము గాని స్వస్థతలు ముఖ్యం కాదంటూ ఒక సమాజమందిరపు అధికారి అంటున్నాడు. లూకా 13:14, క్రొత్త నిబంధనలో కూడుట అనేదానికి (1కొరింథీ 11:17–20, 14:26–33, హెబ్రీ 10:24) ఎప్పుడెప్పుడు కూడవలెనో అనునది పాతనిబంధనలో చెప్పబడినది. అదే మాదిరిని అనుసరించి మెస్సీయ, అపోస్తలులు కూడుచూ మనకు మాదిరి చూపించారు. మీరు ఆ అడుగుజాడలు చెరిపివేసి మీ స్వంత అడుగుజాడలలో నడవమనడం తప్పు.

**ఒక ఉదాహరణ చెప్తాను:** బహిష్టతో ఉన్న స్త్రీని కూడరాదు అనునది ఆజ్ఞ. ఆ ఆజ్ఞ ఇశ్రాయేలీయులకే గాని మనకి కాదు. అని మీరు చెప్పగలరా? **(ఇశ్రాయేలీయులకు అన్యులకు ఒక్కటే విధి, కట్టడ అని బైబిలు బోధించుచుండగా)** నా భార్య, నా ఇష్టం, నేనెప్పుడైనా కూడతాను, ఎలాగైనా కూడతాను, కూడవద్దనడానికి నీవెవడవు? అని అనగలవా? ఈ మాట నీవు పరమతండ్రి తో చెప్పగలవా? నీకు

భార్యను ఇచ్చిన సృష్టికర్త ఎప్పుడు ఆమెతో నీవు కూడవలెనో, ఎప్పుడు కూడకూడదో చాలా వివరంగా నీకు చెప్పాడు. అటులనే దినములను, మాసములను, సంవత్సరములను, ఉత్సవకాలములను, నియామక దినములను ఏర్పాటుచేసిన తండ్రి నీవు ఎప్పుడెప్పుడు కూడాలో, ఎలా కూడాలో, ఎందుకు కూడాలో కూడా బైబిల్లో చెప్పబడింది. ఎవడి ఇష్టం వాడిది కాదు. ప్రపంచంలో ఉన్న అందరికీ ఒకటే రూలు. దినములతో సంబంధం లేదు. అన్నిదినములు సమానమే అనునది వేశ్య ఆత్మ యెహెజ్కేలు 23:38, వేశ్య ఆత్మ కలిగిన ప్రతీ ఆదదీ ప్రతీమగవాడు విశ్రాంతి దినములను సామాన్యదినములుగా ఎంచుతున్నారు. విశ్రాంతిదినముపై చెడువ్రాతలు వ్రాస్తున్నారు. ప్రజలకొరకని విశ్రాంతిదినమును వదిలి పనిచేయవలసిన దినమును ఆరాధనకొరకు రమ్మంటున్నారు. అది మహావేశ్య ఆత్మయేగాని పరిశుద్ధాత్మ కాదు. వీళ్ళంతా మహావేశ్య బోధకులేగాని జీవముగల ఎలోహీం సేవకులు కారు. ఈ వేశ్య (ప్రకటన 17వ అధ్యాయం) తాలూకా వారంతా ప్రజలకోసం, జనసమూహములకోసం, అంటూ వాళ్ళని వాళ్ళు మోసగించుకొనుచూ, ఎదుటివారిని మోసగిస్తూఉంటారు. ఈ వేశ్య ఒడిలో ఎవరెవరున్నారో చూద్దామా! 17:2, భూరాజులు, భూనివాసులు, ఇది విస్తార జలములమీద కూర్చుని ఉంది. 17:1,15 ఆ విస్తార జలములు ప్రజలును, జనసమూహములునైయున్నారు. ఇంత మంది దానివలలో పడిపోయి మత్తులైపోయి ఉన్నారు. ఈ మత్తునుండే పుట్టింది మతం, డినామినేషను, మొదలగు శాఖలు. ఈమహావేశ్య సిద్ధాంతములను నమ్మువారు బోధించువారు పరలోకమునకు వెళ్ళరు. పరలోకరాజ్య ద్వారము చాలా ఇరుకు. ప్రవేశించడానికే ఎంతోపోరాటం చేయాలి. ఎందరో ప్రవేశించాలని ఆశపడతారు కాని అది వారివలనకాదు.

క్రైస్తవ సంఘములన్నీ పేరు మాత్రమే ఆయనది తగిలించుకొని (యెషయా4:1) బ్రతుకంతా వాళ్ళ యిష్టప్రకారమే చేస్తున్నారు. ఎంత గొప్పగా భక్తి నటించినా (యెహెజ్కేలు 33:31-33) వాళ్ళ హృదయం సరియైనది కాదు. మాటల్లో సూపర్ క్రియల్లోనే పాపర్ (తీతు 1:16) **ఉదాహరణకి ఒక మిషన్ తీసుకోండి.** దానిని నడిపించేవాడి అధికారము క్రిందే అందరూ నడవాలి. పేరు మాత్రం మెస్సీయదే గాని అధికారం అంతా మిషన్ హెడ్ దే, కమిటీదే. బైబిలుకేవలం అడ్డు పెట్టుకుని బ్రతకడానికే గాని బైబిలు అధికారమునకు మిషన్ హెడ్ గాని కమిటీగాని, వారి క్రింద పనిచేసే ఎవరూ లొంగరు, విధేయత చూపించరు. అదే విధంగా **కుటుంబాలలో కుటుంబపెద్దలు,** వాళ్ళ అధికారమే చెల్లుబడికావాలి. బైబిలు కేవలం అడ్డుపెట్టుకోవడానికే: కాదని చెప్పగలరా? చిన్నవాళ్ళు సత్యాన్ని అంగీకరించాలంటే పెద్దవాళ్ళ అనుమతి కావాలి. లేకపోతే ఈ పెద్దవాళ్ళు చిన్న వాళ్ళను బ్రతకనివ్వరు. అటులనే భర్తలు భార్యల్ని పరలోకం వెళ్ళనివ్వరు. తల్లిదండ్రులు పిల్లలను పరలోకం వెళ్ళనివ్వరు. ఇలా సత్యవంతులు పెద్దవాళ్ళ మధ్య నలిగిపోతున్నారు.

ఒక పాస్టర్ కి ముగ్గురు కొడుకులు. పెద్దవాడు సబ్బాతు సత్యమని గ్రహించాడు. కాని వాడి తండ్రి ఆదివారం సంస్థలో సూపర్‌వైజర్. సబ్బాతు గూర్చి మాట్లాడకుండా తన కుమారుని నోరుమూయించాడు. ఎదిరించి, బయటకువచ్చి ఆ కుర్రాడు బ్రతకలేదు. అందుకేవాడు ఆకులబనిపె క్రింద ఉన్న మొక్కలా ఉన్నాడు. సంస్థల్లో ఉన్నవాళ్ళ బ్రతుకులూ అంతే. కీర్తనలు 58:1-5 వరకూ చదివితే వాళ్ళ బ్రతుకులు మీకు అర్థంఅవుతాయి. ఎవడో ఇస్కరియోతు యూదా మెస్సీయను 30 వెండి రూకలకు అమ్మివేసాడు. అని ప్రసంగాలు చేస్తున్నారేగాని మీరు మెస్సీయను ఎంత ఎంతకు అమ్ముకోలేదు? సంస్థల్లో కూలికి, సూపర్‌వైజర్ పోస్ట్‌కి, డబ్బుకి అమ్ముకునే గదా మీరు జీవిస్తున్నది. అందుకే గదా మీరు అబద్దాలు బోధిస్తున్నది? ఇస్కరియోతు యూదా కనీసం పశ్చాత్తాపపడ్డాడు. ఒక్క వెండి రూక కూడా ఖర్చుపెట్టుకోలేదు. మీకు ఇస్కరియోతు యూదాలాంటి పశ్చాత్తాపం కూడా లేదే? మీ నడత, మీ పనికిమాలిన బోధలు పరమతండ్రి యెదుట చాలా విపరీతంగా కనబడుచున్నది.

ఒకసారి ఎంతో రిస్క్ తీసుకొని ఏజెన్సీలో సువార్తచెయ్యడాన్ని విశాఖజిల్లా చింతపల్లి వెళ్ళాము. అక్కడ ఒక కూలి బోధకుడు పత్రికలు పంచవద్దంటాడు. నీవు చెప్పినట్లు మేము వినడాన్ని మేము నీసేవకులం కాము. మీకు వ్యతిరేకంగా బోధచెయ్యడానికే వచ్చాము. చింతపల్లి నుండి సీలేరు మీదుగా భద్రాచలం వరకూ పత్రికలు పంచుతాం. మీరు బోధించేవన్నీ అబద్దాలని ప్రజలకు తెలియపరుస్తాం ఆడ్యూటీ మీదే వచ్చాము అన్నాము. నీకు గాని నీ సూపర్‌వైజర్‌కి గాని నీ సంస్థను నడిపే నీనాయకుడికి గాని శక్తివుంటే బైబిలు తీసుకువచ్చి మాట్లాడవచ్చు అన్నాము. ఏదో ఊడబొడుస్తాను అన్నట్లు మాట్లాడాడు. **ముందునీవు సంస్థపాలేరుతనం వదిలి బయటకు రా. నీ కాళ్ళమీదనీవు నిలబడు. సత్యమేమిటో తెలుసుకో. స్వతంత్రంగా జీవించు. బ్రతకలేక సంస్థలో దూరిననీవు మాకు ఏమిబోధిస్తావు?** అని అడిగితే మారుమాటలాడలేదు. 20 సం॥రాలు ఏజన్సీలో నీవు పండిపోయిన బోధకుడవయినా, 20 నిమిషాల్లో నీ బోధ తప్పు అని మేము నిరూపించ శక్తి కలిగిన వారము. పరమతండ్రిచే పంపబడినవారము. నీవు కాదు గదా ఏ శక్తీ ఏజెన్సీలో మమ్ములను ఏమీచేయలేదు. చింతపల్లి నీదా? సీలేరు నీదా? లేక భద్రాచలం నీదా? సర్వసృష్టికీ వెళ్ళి సువార్తచేసే అధికారం ఆయన సేవకులకు ఉంది. సంస్థలో దూరిన నీవు ఎక్కడికి వెళ్ళగలవు ఏమి సత్యాన్ని బోధించగలవు?చెత్త రాజకీయములు తప్ప నీకు తెలిసిన సత్యమేమిటి? బైబిలు పట్టుకొని సత్యాన్ని ఖూనీ చెయ్యడాన్ని తప్ప, మీరు ఎందుకూ పనికిరారు. ఏజెన్సీలో సువార్తకని వెళ్ళి సంస్థలో దూరి పనికిమాలిన రాజకీయములు నేర్చుకొని సూపర్‌వైజర్ అయ్యి, ఒక ముండను ఉంచుకొని సువార్తచేస్తున్నావారలారా! రక్తసంబంధి విషయంలో నీతిలేని మీరు ఏజన్సీలో ఏప్రజలకు ఏమి నీతి నేర్పగలరు? ఎవరు నిన్ను ఆయన సేవకునిగా నమ్ముతారు? 300 రూ॥లు ఇచ్చి ఎంతో ఇస్తున్నట్లు సంతకాలు చెయ్యించుకునే సంస్థనాయకులలో పరిశుద్ధాత్మ ఉంటుందంటారా? అలాంటి నీతిహీనమైన పనులు చేసేవారితో మీరు చేతులు కలిపి నీతిమంతులు అవ్వగలరా? ఒక్కసారి కీర్తనలు 50:16-22 వరకూ చదివి అది మీరు కాదని చెప్పగలరా? మీరు భరించుకోలేని నిజం ఒక్కటి చెప్పి ముగిస్తాను.

నేను ఏజన్సీలో ఒక సంస్థలో పనిచేయుచున్న రోజుల్లో ఒక దర్శనం చూసాను. నేను ఏజన్సీకి ఒక ప్రవచన ప్రకారంగా వెళ్ళాను. నన్ను తీసుకెళ్ళినవాడు సైడ్ అయ్యిపోతాడని నాకు తెలుసు. ఒకరోజు మిషినరీని ఎదిరించవలసి వచ్చింది. పరమ తండ్రి మాటకు కట్టుబడి మిషినరీని ఎదిరించాను. ఇలాగైతే మా సంస్థలో నీవుపనికిరావు అన్నాడు. మీ సంస్థ పరలోకానికి పనికిరాదు అని నేను అన్నాను. తర్వాత రోజు ఒక ప్రవక్తలాంటివాడు వచ్చాడు. జరగనున్న అన్ని విషయములు నాకు చెప్పాడు. బంధువులు, మిత్రులు, ఎలా దూరం అవుతారో, నేను ఎన్ని బాధలు పడవలసివుందో అన్నీ వివరించి చెప్పాడు. ఆప్రకారంగానే అన్నీ జరిగాయి. ఒకరోజు దర్శనంలో నేను చాలామందితో సువార్తచేస్తూ చెరకుతోట దాటవలసివస్తుంది. ఎందుకో ఒకసారి నేను ఆగి చెరకుతోట యొక్క కందకాలను పరిశీలిస్తున్నాను. కందకాల్లో మహావిషపూరిత సర్పములు ఉన్నాయి. పైకి చెత్తగా తోట కనిపిస్తున్నదే గాని లోపల కందకాలలో చాలా బలమైన పాములు, మహావిషసర్పములు మెదులాడుతున్నాయి. వెంటనే నా వెనుక వస్తున్న జనాంగాన్ని ఆపి, వాళ్ళకి పరిస్థితి వివరించి; **తప్పించుకొని వెళ్ళిపోవడం మంచిదా? లేక పూర్తిగా వీటిని చంపివెయ్యడం మంచిదా?** అని ఆలోచిస్తున్నాను. వెంటనే పరిశుద్ధాత్మ నాకు చెప్పిన విషయం ఏమంటే: తోట అంతా అంటించేసి పారిపోయే ప్రతీ సర్పమును చంపివెయ్యమని చెప్పింది. వెంటనే నాతో ఉన్న సహోదరులకు చెప్పాను. పెట్రోలు టిన్నులు తీసుకురండి మూలగా ఉన్న నాలుగు సైడుల నుండి పెట్రోలు చల్లి, సైడులనుండి ఒక్కసారే సెంటర్‌కు అంటుకునేలా వెలిగించమన్నాను. బడితెలు ఇచ్చి పారిపోయే ప్రతీ సర్పమును చంపివెయ్యమన్నాను. మంట అంటుకుంది, పాములు పైకి లేచి మంటలో పడిపోతున్నాయి. మా సహోదరులందరూ బడితెలు తీసుకుని పారిపోయే పాములను చంపివేస్తున్నారు. అప్పుడు నేను ప్రార్థనచేసి నాయనా! తండ్రీ! ఏమిటీ పాములు? అని అడిగాను. **వీళ్ళే క్రైస్తవ బోధకులు** అని చెప్పాడు. అప్పుడు బాప్తీస్మమిచ్చిన యోహాను బోధ **సర్పములారా! సర్పసంతానమా!** అనే మాట గుర్తుకు వచ్చింది. తర్వాత ఇశ్రాయేలీయులలో బయలుదేవతాభక్తిని రూపుమాపిన యెహు(2రాజు10:18-28) గుర్తుకు వచ్చాడు. నిజమే సత్యాన్ని ఖూనీ చేయడాన్ని సిద్ధపడుతున్న పాములను (బోధకులను) ఎవర్నీ వదలవద్దు. ఏడినామినేషనువాడైనా సరే, ఏమిషనువాడైనా సరే ఎవర్నీ వదలకూడదు అని నిర్ణయించుకున్నాను. అందుకే **"సత్యమునకై పోరాటం"** అంటూ అన్ని పాముల (డినామినేషన్స్) మీద పరిశుద్ధాత్మ అగ్నిని దింపాలని రాత్రింబగళ్ళు కష్టపడుతున్నాను. ఆ పరిశుద్ధాత్మ ద్వారా వ్రాయబడిన వాక్యం అందరికీ అర్థం కావాలని ప్రయాసపడుతున్నాను. **నాయకులలోనే దయ్యాలు ఉన్నాయి. వాళ్ళు సత్యము బోధించుటకన్నా, సంస్థలను, వారి శాసనములను, వారి స్వంత ఇష్టములను నెరవేర్చుకొనుటకే చూస్తున్నారు.** గనుక సత్యసంబంధులైన మీరంతా వాక్యపులోతుల్లోకి వెళ్ళి డినామినేషన్స్ అన్నిటినీ వాక్యంతో కాల్చిపారేయండి. మెస్సీయ యొక్క పరిశుద్ధాత్మఅగ్నిలో క్రైస్తవబోధకుల అన్యాగ్ని హతమైపోవును గాక! యషువమెస్సీయకే ఘనత-మహిమ-యుగ యుగములు చెల్లును గాక!



**యషువ మెస్సీయ పని నిమిత్తమై అభిషేకింపబడిన సహో. రమేష్ (రావిగూడెం, ఖమ్మం జిల్లా) సహో. జోసఫ్ (పూలపల్లి, ప॥గో॥జిల్లా)**



**భద్రాచలంలో మా ప్రియ సహోదరులైన సంజీవరావుగారు, కిరణ్‌గారు, విజయ్‌గారు, రమేష్‌గారు మొదలగువారితో "సత్యమునకై పోరాటం" సువార్త బృందం**



**భద్రాచలం నుండి సీలేరు, డొంకరాయి, చింతపల్లి, పాడేరు మొదలగు ప్రాంతములకు సువార్త నిమిత్తమై బయలుదేరుచున్న సమయంలో**

*Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma ©* *. All Rights reserved*